జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
సోమవారం | 23 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 8

## యథావిధిగా ప్రజావాణి



### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగించనున్నట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# నిద్రపోతున్న... నిఘా నేత్రాలు




- గోపాలరావుపేటలో నిర్వీర్యమైన సీసీ కెమెరాలు
- గతంలో దొంగతనాలకు కారణమైన నిర్లక్ష్యం
- మళ్లీ పునరావృతమవుతుందా అన్న భయం
- అధికారుల చర్యలు అవసరం

6



## ఆదర్శ నగరంగా తీర్చి దిద్దుతా

ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు

నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ మేయర్‌గా బాధ్యతల స్వీకారణ

5

## వైభవంగా నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం



8




2

## పెండింగ్ బిల్లులపై మాజీ సర్పంచ్ ఆవేదన

సబ్ ట్రెజరీలో నిలిచిన బిల్లులు

# చిప్పలపల్లిలో అటవీ భూములపై అక్రమ కబ్జాలు?

## దహన సంస్కారాలకే అడ్డంకి గ్రామంలో ఉద్రిక్తత

**ముస్తాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** ముస్తాబాద్ మండలం పరిధిలోని చిప్పలపల్లి గ్రామంలో అటవీ భూములపై అక్రమ కబ్జాలు పెరుగుతున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ఫారెస్ట్ భూమిని కొంత కాలంగా ఓ వ్యక్తి ఆక్రమించుకుని బోర్లు త్రవ్వించి, భూమిని చదును చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఆ భూమిలో సుమారు 30 సంవత్సరాలుగా కబ్జాలో ఉన్న కొడిమ్యాల సతీష్ తండ్రి మరణించగా, దహన సంస్కారాల కోసం వచ్చిన కుటుంబ సభ్యులను, గ్రామ సర్పంచును కబ్జాదారు అడ్డుకుని దౌర్జన్యానికి పాల్పడ్డాడని బాధితులు ఆరోపిస్తున్నారు. “ఇది ప్రభుత్వ అటవీ భూమి అయినా, వ్యక్తిగత ఆస్తిలా ప్రవర్తిస్తూ బెదిరింపులకు దిగుతున్నారు” అని గ్రామస్తులు పేర్కొన్నారు. స్థానికుల సమాచారం ప్రకారం, సంబంధిత వ్యక్తి జేసీబీలతో భూమిని పూర్తిగా చదును చేసి, బోర్లు వేసి సాగుకు సిద్ధం చేస్తున్నాడని తెలుస్తోంది. ఈ విషయమై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు స్పందించలేదని గ్రామస్థులు వాపోతు న్నారు. అక్రమ కబ్జాలు, బోర్లు, భూమి చదును వంటి చర్యలు చట్టవిరుద్ధమని తెలిసినా బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని అంటు న్నారు.



### బాధితుడు కొడిమ్యాల సతీష్ ఆవేదన

ప్రభుత్వం ఇచ్చిన భూమిలో తానే 30 సంవత్సరాలుగా ఉన్నానని, అయితే స్థానికంగా ప్రభావశీలుడిగా పేరున్న ఒక వ్యక్తి ఆ భూమిని అక్రమంగా ఆక్రమించుకుని జేసీబీలతో చదును చేసి బోర్లు వేసి వ్యవసాయం చేస్తున్నాడని సతీష్ ఆరోపించాడు. ఈ విషయమై అటవీ, రెవెన్యూ శాఖ అధికారుల చుట్టూ తిరిగినా ఎలాంటి స్పందన లేదని వాపోయాడు. “నాకు గుంట భూమి కూడా లేదు. నా తండ్రి దహన సంస్కారం ఎక్కడ చేయాలి? మా కుటుంబానికి జీవనాధారం అయిన భూమిని ఇలా ఆక్రమించుకుంటే మేమేం చేయాలి?” అంటూ బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు. పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ‘పరిశీలిస్తాం’ అని చెప్పి వాయిదా వేస్తున్నారని పేర్కొన్నాడు. అటవీ భూమిపై బోర్లు వేయడం, పంటలు పండించడం చట్టవిరుద్ధమైతే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని అక్రమ కబ్జాలను తొలగించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై అటవీ శాఖ అధికారులను సంప్రదిం చగా, “విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం” అని తెలిపారు. కాగా, గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రికి ఘన సన్మానం



**మెట్‌పల్లి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**

మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన మైలారపు లింబాద్రికు ఘన సన్మానం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘానికి గర్వకారణంగా మున్సిపల్ చైర్మన్ పదవిని చేపట్టిన సందర్భంగా ఆయనను బీర్‌పూర్ మండలానికి చెందిన జగిత్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు అక్కిన వేణుగోపాల్ ప్రత్యేకంగా మెట్ పల్లి పట్టణంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా లింబాద్రిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మెట్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ఆయన సమర్థవంతమైన నాయకత్వం ప్రదర్శించి, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.

## అంబేద్కర్ పరీక్షల నిర్వహణ అమోఘం

### జేడీ డాక్టర్ రాజేందర్ రెడ్డి

**మెట్ పల్లి, ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి):**



ఈ నెల 17 వ తేదీ నుంచి ప్రారంభమైన అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నారని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ (జే డి) డాక్టర్ రాజేందర్ రెడ్డి కితాబిచ్చారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ అధ్యయన కేంద్రాన్ని (46) ఆదివారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , రెగ్యులర్ పరీక్షల మాదిరి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పరీక్షలను నిర్వహిస్తున్నారని, అందువల్ల విద్యార్థులకు విద్యా ప్రమాణాలు పెరగడంతో పాటు పోటీ పరీక్షలలో పాల్గొనడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ అధ్యయన కేంద్రంలో పరీక్షల నిర్వహణ పటిష్టంగా ఉందని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులు క్రమ శిక్షణతో మెలుగుతున్నారని, రెగ్యులర్ విద్యార్థుల మాదిరిగా పరీక్షలు రాస్తున్నారని ఆయన కొనియాడారు.పరీక్షల నిర్వహణ పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య, కళాశాల అంబేద్కర్ కో - ఆర్డినేటర్ బిల్ల రాజేందర్ లను జేడీ డాక్టర్ రాజేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. సిబ్బంది కొమురయ్య , కళాశాల పరీక్షా కేంద్రం పరిశీలకులు సత్యనారాయణ ఉన్నారు.

## గ్రామీణ స్థాయి క్రీడల పోటీలు

**గొల్లపెల్లి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**

మండలం లోని రాఘవపట్నం గ్రామంలో వాలీబాల్ క్రీడాకారులకు సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ జెర్సీ,వాలీబాల్ మరియు నెట్ ఫ్లడ్ లైట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది. క్రీడాకారులను ఉద్దేశించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి అని రాబోయే రోజులలో మండల స్థాయి జిల్లా స్థాయి క్రీడల్లో రాణించి రాఘవపట్నం గ్రామానికి మంచి పేరు తీసుకు రావాలని కోరువడం జరిగింది.గొల్లపల్లి వీబీఏ ప్రెసిడెంట్ జగన్ చందోలి వీబీఏ ప్రెసిడెంట్ తాజోద్దీన్ గంగాదేవిపల్లి సర్పంచ్ జలంధర్ ఉప సర్పంచ్ రవి వార్డుసభ్యులు తిరుపతి గౌడ్ గంగాధర్ మధు శ్రీకాంత్ పాల్గొన్నారు.



## వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్




**ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

జగిత్యాల జిల్లా స్థాయిలో ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్యూ ఎడ్యుకేషన్ కాంటెస్ట్ లో పాల్గొని ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించిన గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ విద్యార్థులు రాజేశ్వరి, భవిక లకు ఈరోజు జగిత్యాల మండల విద్యాధికారి చంద్రకళ మేడం గారిచే బహుమతి ప్రధానోత్సవం చేయబడింది. భగవద్గీత మరియు మానవతా విలువల పై విద్యార్థుల జ్ఞానాన్ని పరీక్షించి ఇస్కాన్ వారు నిర్వహించిన ఈ పరీక్ష లో నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులను ఈ సందర్భంగా మండల విద్యాధికారి గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు గోల్డెన్ విజన్ మోడల్ స్కూల్ అధ్యాపకులు శ్రీనివాస్, రమ్య, సౌమ్య గార్లు కూడా పాల్గొన్నారు.

## దోమల నివారణకు డ్రైనేజీల్లో మందు పిచికారీ



**మెట్ పల్లి, ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి):** మండలంలోని వేంపేట్ గ్రామంలో దోమల పెరుగుదలను అరికట్టేందుకు అన్ని డ్రైనేజీల్లో దోమల నివారణ మందు పిచికారీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పాలకవర్గం ఈ చర్యలు చేపట్టింది. గ్రామ సర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఉపసర్పంచ్ అల్లూరి సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు జెల్ల శ్రీనివాస్ యాదవ్, బక్కి సోని కళ్యాణ్, గోరుమంతుల రఘు, ఏఎంసీ డైరెక్టర్ పల్లి శేఖర్ గౌడ్‌లు స్వయంగా హాజరై పనులను పర్యవేక్షించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, డ్రైనేజీల్లో సమగ్రంగా మందు పిచికారీ చేయించ డంతో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు తగ్గుముఖం పడతాయని నాయకులు తెలిపారు. గ్రామ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ చర్యలతో గ్రామంలో ఆరోగ్యకర వాతా వరణం నెలకొం టుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ పాలకవర్గాన్ని అభినందించారు.

## పెండింగ్ బిల్లులపై మాజీ సర్పంచ్ ఆవేదన

### సబ్ ట్రెజరీలో నిలిచిన బిల్లులు



**కొడిమ్యాల,ఫిబ్రవరి 22,(ప్రజాజ్యోతి):**

మండలంలోని హిమ్మత్రావుపేట గ్రామంలో 202324లో సిడిపి, ఎస్డీఎఫ్, 15వ ఆర్థిక సంఘం, డిఎమ్ఎఫ్టీ నిధులతో నిర్మించిన భవనాల బిల్లులు ఇప్పటికీ చెల్లింపుకాకపోవడంతో మాజీ సర్పంచ్ కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. 2024 ఏప్రిల్‌లో చెక్కులు అందజేసి జగిత్యాల సబ్ ట్రెజరీలో జమ చేసినప్పటికీ ఖాతాల్లో నగదు జమ కాలేదని తెలిపారు. ఫ్లూడ్, ఎన్‌ఆర్‌ఈజిఏఎస్ పనుల బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం స్పందించి వెంటనే చెల్లింపులు చేయాలని కోరారు.

## సొంతింటి కల నెరవేరుతుంది



**రాయికల్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన చందనగిరి పావనికి ఇందిరమ్మ పథకం కింద మంజూరైన నూతన గృహాన్ని గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూమిలేని మరియు నిరాశ్రయ కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ పథకం ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి అందిస్తున్న సహాయం వారి జీవనోపాధిని మెరుగుపరచడమే కాకుండా భద్రతా భావనను కలిగిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో గ్రామ పంచాయతీ కృషి కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వార్డు సభ్యుడు బిచ్చల ధనంజయ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కోరిపల్లి స్వామిరెడ్డి, నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, కారోబార్ కిషోర్ పాల్గొన్నారు.

## బీర్‌పూర్ పీఎం శ్రీ పాఠశాలకు

# జిల్లా స్థాయి స్వచ్ఛ హరిత విద్యాలయం పురస్కారం

**బీర్ పూర్, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):** విద్యాబోధనతో పాటు పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న బీర్‌పూర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల జిల్లా స్థాయి స్వచ్ఛ హరిత విద్యాలయం పురస్కారానికి ఎంపికైంది. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా విద్యాధికారికె. రాము చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర స్థాయి హరిత మిత్ర అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఈ అవార్డును అందుకున్నారు. కేవలం విద్యకే పరిమితం కాకుండా, పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న అత్యాధునిక వసతులు, పర్యావరణ హిత కార్యక్రమాల వల్ల ఈ పురస్కారం దక్కినట్లు అధికారులు తెలిపారు. కిచెన్ గార్డెన్: సేంద్రియ ఎరువుల ద్వారా సాగు చేస్తున్న తోటలోని ఆకుకూరలు, కూరగాయలను పీఎం పోషణ (మధ్యాహ్న భోజనం)లో అందిస్తూ పౌష్టికాహారాన్ని చేరవేస్తున్నారు. మౌలిక సదుపాయాలు: మినరల్ వాటర్ సౌకర్యం, ఫ్లవర్ గార్డెన్,



పకడ్బందీగా శానిటేషన్, మరియు ప్రతి తరగతి గదికి డస్ట్ బిన్ ఏర్పాటు చేశారు. నీటి పొదుపు & ఇంధనం: రైన్ వాటర్ హార్వెస్టింగ్, సోలార్ ప్యానెల్స్, వేస్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ ద్వారా వనరుల పొదుపు చేస్తున్నారు. వ్యర్థాల నిర్వహణ: పైప్ కంపోస్ట్, వర్మి కంపోస్ట్ ద్వారా తడి చెత్తను ఎరువుగా మార్చి మొక్కలకు వాడుతున్నారు.పాఠశాలలో నెలకొన్న పరిశుభ్రత, ఎకో-క్లబ్ కమిటీ పనితీరును గుర్తించిన ప్రభుత్వం, సర్వేలో 5-స్టార్ రేటింగ్ ఇచ్చి ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుదర్శన్‌ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా విద్యాధికారి కే రాము, ఏఎంఓ సెక్టోరల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, సెక్టోరల్ ఆఫీసర్ కోరుట్ల మహేష్, సెక్టోరల్ ఆఫీసర్ చిప్ప సత్యనారాయణమరియు పరీక్షల విభాగం అధికారి పి. నరేందర్ మరియు 18 మండలాల విద్యాధికారులు పాల్గొన్నారు, పాఠశాలకు అవార్డు వచ్చినందుకు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

# అత్తింటి వేధింపులు..ఒకే వారం వ్యవధిలో భార్యాభర్తల మృతి

### రెండు కుటుంబాల్లో తీవ్ర విషాదం


కరీంనగర్ క్రైం, **ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** గోదావరిఖని పట్టణంలో చోటుచేసుకున్న హృదయ విదారక ఘటనలో అత్తింటి వేధింపులు తట్టుకోలేక ఇటీవల మమత (29) ఆత్మహత్యకు పాల్పడగా,చికిత్స పొందుతూ ఆమె భర్త కంబాల నరేష్ ఆదివారం మృతి చెందాడు.ఒకే వారం వ్యవధిలో భార్యాభర్తలు ఇద్దరూ మృతి చెందడంతో రెండు కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోయాయి.కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గోదావరిఖని పట్టణంలోని గంగానగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్న మమత,నరేష్‌ల మధ్య తరచూ గొడవలు జరుగుతున్న నేపథ్యంలో మమత తన చిన్నాన్న ఇంటికి వెళ్లింది.ఈ క్రమంలో మంచిర్యాల సమీపంలోని నస్పూర్ కాలనీలో ఉన్న మమతకు,మ-



రునాడు ఇంటి యజమాని ఫోన్ చేసి ఆమె భర్త నరేష్ అపస్మార స్థితిలో పడి ఉన్నాడని సమాచారం అందించారు. వెంటనే గోదావరిఖనికి చేరుకున్న మమత, నరేష్‌ను సింగరేణి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా,అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని మెడికోవర్ ఆసుపత్రికి తరలించారు.ఈ సమయంలో అత్తింటి వారి నుంచి మమతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవడంతో, వారి సూటిపోటి మాటలను భరించలేక మమత తీగలగుట్టపల్లి హనుమాన్ రైల్వే ట్రాక్ సమీపంలో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంది.ఈ ఘటనపై మమత తల్లిదండ్రులు భర్త నరేష్‌తో పాటు అత్తమామలపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి, మమత మృతదేహానికి శవ పరీక్ష నిర్వహించిన అనంతరం తల్లిదండ్రులకు అప్పగించారు.ఈ కేసు విచారణ కొనసాగుతున్న క్రమంలో ఆదివారం ఉదయం నరేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు.నరేష్ మృతదేహాన్ని తదుపరి విచారణ నిమిత్తం గోదావరిఖనికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.ఒకే వారం వ్యవధిలో భార్యాభర్తలు ఇద్దరూ మృతి చెందడంతో ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

## తాట్లవాయిలో వివాహ వేడుకకు సర్పంచ్ ఆకుల మల్లేశం కానుక

**రాయికల్ , ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** రాయికల్ మండలం తాట్లవాయి గ్రామ సర్పంచ్ ఆకుల మల్లేశం పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ గ్రామంలోని ప్రతి పెండ్లి కూతురికి రూ. 5,016 నగదు కానుకగా అందజేస్తున్న విషయం తెలిసిందే. ఆ హామీ భాగంగా ఈ రోజు తాట్లవాయి గ్రామానికి చెందిన సట్టాజీ సుజాత తిరుపతి దంపతుల కుమార్తె సౌమ్య వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి రూ. 5,016 నగదు కానుకగా అందజేశారు.ఈ వివాహ కార్యక్రమం నిర్మల్ జిల్లా కనకాపూర్ గ్రామంలోని కె ఎన్ ఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించబడింది. ఈ సంద ర్భంగా సర్పంచ్ మల్లేశం మాట్లాడుతూ గ్రామం లోని ఆడబిడ్డల వివాహాలకు తనవంతు సహకా రం అందించడం ఆనందంగా ఉందన్నారు. సర్పంచ్ చేపడుతున్న ఈ కార్యక్రమంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తాజా మాజీ ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి సురేందర్ నాయక్, ఉపసర్పంచ్ మారుపాక నారాయణ, మాజీ సర్పంచ్ కోసరి మహేష్, వార్డు సభ్యులు నూతికట్ల వెంకటీ, రాకేష్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మండేపల్లి గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం



**తంగళ్ళపల్లి , ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** శ్రీ భవానీ ఐ క్లినిక్ & ఆప్టికల్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం సర్పంచ్ గాదగోని సాగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .ఇట్టి వైద్య శిబిరంలో ఉచితంగా అన్ని రకాల కంటి పరీక్షలు అనగా దగ్గర చుపు దూరం చూపు తలనొప్పి మెడనొప్పి మరియు మోతి బిందువు మొదలగు అన్ని కంటి పరీక్షలు జరిపి అవసరం ఉన్నా వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలిపారు. ఉచితంగా కంటి పరీక్షలు మరియు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. సుమారు 30 మంది ఈ కంటి పరీక్షలు నిర్వహించగా నలుగురికి ఉచిత ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాధగోని సాగర్ ఉపసర్పంచ్ యాస సందీప్, అమరాగొండ ప్రభుదాస్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల యోగా



**గంభీరావుపేట ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని దమ్మన్నపేట గ్రామంలో ఎన్ఎస్-ఎస్ ప్రత్యేక శిబిరం ఐదో రోజులో భాగంగా ఆదివారం కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్ పర్సన్ . విజయలక్ష్మి గారి అధ్యక్షతన, ఎన్ఎస్ఎస్ పీవో పాక ధర్మపురి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. యోగ కార్యక్రమంలో సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామల్ల సంపత్, భూక్య తిరుపతి,జూనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు యోగ అభ్యసనాలను నేర్పించారు. మన భారతదేశం నేర్పిన యోగ అభ్యసనాలను ఆదివారం రోజున ప్రపంచమే గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జూన్ 21న జరుపుకుంటామని, యోగ మరియు శారీరక వ్యాయామం వలన వాలంటీర్లకు మానసిక ప్రశాంతత, దేహదారుఢ్యం, సమస్యల పట్ల సానుకూల దృక్పథం ఏర్పడుతుందని, సమస్యలు ఎదుర్కొనే ధైర్యం వస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు మరియు కళాశాల జంతు శాస్త్ర విభాగ ఆధ్యాపకులు కేవీ బిక్షమయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## హంసిణి డిజి స్కూల్లో ఫేర్‌వెల్ పార్టీ



**వేములవాడ, ఫిబ్రవరి, 22: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్లో ఆదివారం ఫేర్‌వెల్ పార్టీ ఉత్సాహంగా నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు, పాటలు, మిమిక్రీ ప్రదర్శనలు, వివిధ గేమ్స్ నిర్వహిస్తూ సందడిగా గడిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మొత్తం కార్యక్రమం పాఠశాల మినీ థియేటర్‌లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని పదవ తరగతి పరీక్షలకు సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## గ్రామ సమగ్ర సంక్షేమ సాధనలో మహిళ నాయకత్వం కీలకం

**శంకరపట్నం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం జాతీయ గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రాజేంద్రనగర్ లో ఈనెల 16 నుండి 19 వరకు జరిగిన ప్రతిష్టాత్మక శిక్షణ కార్యక్రమంలో శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత తిరుపతి పాల్గొని మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా గ్రామస్థాయిలో మహిళా నాయకుల సామర్థ్యాలను పెంపొందించడం, స్థానిక పాలనలో వారి పాత్రను బలోపేతం చేయడం, మహిళా సాధికారతకు దిశానిర్దేశం చేయడం ప్రధాన లక్ష్యాలుగా పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి, పారదర్శక పాలన, సమగ్ర సంక్షేమం సాధనలో మహిళా నాయకత్వం కీలకమని స్పష్టం చేసిందన్నారు. మహిళా నాయకత్వానికి, శక్తినిచ్చే ఈ కార్యక్రమంలో పాల్గొని మంచి సందేశం తెలిపారు.



## ఓపెన్ టెన్త్,ఇంటర్ బేస్ లైన్ పరీక్షలు



ధర్మారం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్ లో ఆదివారం ఓపెన్ ఇంటర్, ఓపెన్ టెన్త్ బేస్ లైన్ లెవెల్ పరీక్షలు నిర్వహించినట్లు ఓపెన్ టెన్త్ ఇంటర్ కోఆర్డినేటర్ పాఠశాల ప్రిన్సిపల్ వడ్లూరి కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బేస్ లైన్ లెవెల్ పరీక్షలు ఆన్లైన్ ద్వారా చరవాణిలో రాసినట్లు ఆయన తెలిపారు. అనివార్య కారణాలవల్ల మధ్యలో చదువు మానేసిన అనేక మంది 10,ఇంటర్ తరగతి చదవలేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం వారికి మంచి అవకాశం కల్పించిందని అందులో భాగంగా ఈరోజు బేస్ లైన్ లెవెల్ పరీక్షలు నిర్వహించామన్నారు. చివరి పరీక్షలు ఏప్రిల్ మాసంలో పెద్దపల్లిలో ఉంటాయని. అందుకు విద్యార్థులందరినీ సన్నద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పోగొట్టుకున్న .సెల్ ఫోను. అప్పగించిన .ఏ.ఎస్.ఐ. నీలిమ.

కాల్వ శ్రీరాంపూర్ , ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. పందిళ్ళ. గ్రామానికి చెందిన. దబ్బేట. శ్రీకాంత్. సెల్ఫోన్. పోగొట్టుకున్నాడు. బాధితుడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సి ఈ ఐ ఆర్ ద్వార. గుర్తించి. సెల్ ఫోన్ బాధితునికి ఆదివారం రోజున ఏఎస్ఐ నీలిమా .చేతుల మీదుగా. అందజేశారు. బాధితుడు శ్రీకాంత్ పోలీసులకు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గూడెం గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య శివపార్వతుల దివ్య కళ్యాణం

ముస్తాబాద్, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

ముస్తాబాద్ మండలం పరిధిలోని గూడెం గ్రామంలో ఆదివారం రోజు శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కోడె రవి ఆధ్వర్యంలో మూడవసారి ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించి, పార్వతి పరమేశ్వరుల దివ్య కళ్యాణాన్ని భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరిపించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య తలంబ్రాల వేడుక కనులపండువగా సాగింది. శివాలయంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ మహోత్సవం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పింది. గూడెం మరియు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగా పండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొడం విష్ణు, స్వరూప రాణి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



## వైభవంగా విగ్రహప్రతిష్టా మహోత్సవం



వేములవాడ, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

చందుర్తిమండలకేంద్రంలోఇటీవలనూతనంగానిర్మించినమల్లికార్జునస్వామిఆలయంలోవిగ్రహాప్రతిష్టపనమహోత్సవంలోప్రభుత్వ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొనిప్రత్యేక పూజలునిర్వహించారు. ఈకార్యక్రమంలో మార్కెట్కమిటీచైర్మన్, చేలుకల. తిరుపతి పటేల్, చేలుకల. గంగాధర్ పటేల్, గ్రామ ప్రజలు, కాంగ్రెస్నాయకులు, పాల్గొన్నారు.

## ఎలుగుబంటి మాస్క్ ధరించిన వ్యక్తిని చూసి కోతులు పరుగులు

శంకరపట్నం, ఫిబ్రవరి22( ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను ముప్పు తిప్పల పెడుతూ, ఇండ్లపైన చేరి బేంబెల్లెత్తిస్తున్న వానరాలను తరమాడనికి కరీంపేట్ గ్రామపంచాయతీ పాలకవర్గ వినూత్నంగా ఆలోచించి ఎలుగుబంటి మాస్క్ ను తెప్పించి. ఆ మాస్క్ ను ఒక వ్యక్తికి ధరింపజేసి గ్రామంలోని పలు వార్డులో తిరుగుతూ కోతులను తరిమికొట్టారు. ఎలుగుబంటి మాస్క్ ధరించిన వ్యక్తిని చూసి కోతులు భయంతో పరుగులు పెట్టాయి. త్వరలోనే మరిన్ని మాస్కులు తెప్పించి కోతుల బాధను కొంతైనా తగ్గించే ప్రయత్నం చేస్తామని సర్పంచ్( శ్రీలత ) ఉప సర్పంచ్ చింతం రాజేశం, వార్డు సభ్యులు తెలిపారు. మరియు , మొలంగూర్, గుడాటిపల్లి ,మక్త,చింతలపల్లి ఆముదాలపల్లి, రాజాపూర్ నల్ల వెంకయ్య పల్లి ,గ్రామ ప్రజలు ఇలాంటి మాస్కులు ధరించి,మా గ్రామంలో కూడా చేయాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.



## సైబర్ నేరాలపై అప్రమత్తతే రక్షణ



ఎస్సై క్రాంతి కుమార్

జమ్మికుంట, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట ఎస్సై క్రాంతి కుమార్ గ్రామస్తులకు కీలక సూచనలు చేశారు. ఆన్లైన్ మోసాలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా చదువుకున్న వారే సైబర్ మోసగాళ్లకు ఎక్కువగా బలవుతున్నారని తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే కాల్స్, సందేశాలకు స్పందించవద్దని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, ఆధార్ సమాచారం వంటి వ్యక్తిగత వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో భయపెట్టి డబ్బులు దోచుకునే మోసాలు పెరిగాయని, అలాంటి బెదిరింపులకు లోనుకాకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్లైన్ను సంప్రదించవచ్చని, అలాగే అధికారిక సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు నమోదు చేయవచ్చని వివరిం చారు. గ్రామస్తులు సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ద్వారానే మోసాలను నివారించవచ్చని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం



శంకరపట్నం, ఫిబ్రవరి22 (ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లోని ఆముదాల పల్లి గ్రామానికి చెందిన ఎటపు సమ్మయ్య అనే వ్యక్తి ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబానికి సర్పంచ్( తాళ్ల పెల్లి మొగిలి ) 5000 రూపాయలు అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. సమ్మయ్య కుటుంబ సభ్యులు సర్పంచ్ మొగిలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మండల మాజీ అధ్యక్షులు ( పెద్ది శ్రీనివాస్ రెడ్డి ) గడ్డం ఓదెలు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు దొంగల మహేష్, దొంగల శ్రీనివాస్, కనబోయని రవి తదితరులు పాల్గొన్నారు

## ఆమోదయోగ్యమైన ఈహెచ్ఎస్ అమలు చేయాలి

### పీఆర్టీయూ టీఎస్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):



ఉద్యోగ,ఉపాధ్యాయులు కోరుకున్నట్లుగా అందరికీ ఆమోదయోగ్యమైన ఈహెచ్ఎస్ (ఎంప్లాయి హెల్త్ స్కీం)ను అమలు చేయాలని పీఆర్టీయూ టీఎస్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న ఎంప్లాయి హెల్త్ స్కీం అమలుకు కొన్ని సంఘాల నాయకుల సమక్షంలో విడుదల చేసిన ప్రతిపాదనల విషయంలో క్షేత్ర స్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల నుండి తీవ్ర ఆక్షేపణలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా ఉద్యోగుల వాటా వారి మూలవేతంలో1.5 శాతం ఇవ్వాలనే ప్రతిపాదన ఉద్యోగులందరికీ ఆమోదయోగ్యం కాదని మండిపడ్డారు. ఇది ఉద్యోగుల సంక్షేమం పై ప్రభుత్వం సహరించనట్లుగా లేదని, ప్రభుత్వానికే కొందరు ఉద్యోగులు సహకారం అందించేటట్లుగా ఉందని విమర్శించారు. వెంటనే ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయులు కోరుకున్నట్లుగా అందరికీ ఆమోదయోగ్యమైన, సమానమైన వాటా రూ.500 తీసుకొని ప్రతి సంవత్సరానికి మారే కేంద్ర ప్రభుత్వ హెల్త్ స్కీం రేట్ల స్లాబ్ ల ప్రకారం హాస్పిటల్ కు చెల్లించే విధంగా, ఏ కార్పొరేట్ హాస్పిటల్లోనైనా నగదు రహిత చికిత్స చేసుకొనే విధంగా తక్షణమే అమలు చేయాలని ఓ పత్రిక ప్రకటనలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ పునర్నిర్మాణ రాష్ట్ర కన్వీనర్ కర్రు సురేష్ డిమాండ్ చేశారు. ఉద్యోగ,ఉపాధ్యాయ సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో ఈహెచ్ఎస్ అమలుకు ముందుకు వచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఒక మంచి ఆలోచన తో అమలు చేస్తున్న ఆరోగ్య పథకం ఆదిలోనే ఆటంకం కలుగకూడదననే ఉద్దేశ్యంతో క్షేత్ర స్థాయిలో ఉద్యోగ, ఉపాధ్యాయుల అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నామని తెలిపారు. కమిటీల పేరుతో కాలయాపన లేకుండా వెంటనే ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ అనుకూలమైన ఆరోగ్య పథకాన్ని తక్షణమే అమలు చేసి, ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

# ఆదర్శ నగరంగా తీర్చి దిద్దుతా

### ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు
### నగర మేయర్ కొలగాని శ్రీనివాస్
### కరీంనగర్ మేయర్‌గా బాధ్యతల స్వీకారణ



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్ల సమగ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్‌గా కొలగాని శ్రీనివాస్ ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది మేయర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తొలి సంతకం రూ.49 లక్షల అభివృద్ధి పనులపైపదవీ స్వీకారం అనంతరం మేయర్ కొలగని శ్రీనివాస్ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి అవసరాల కోసం రూ.49 లక్షల విలువైన అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైల్‌పై తొలి సంతకం చేశారు. నగర ప్రజలకు తాగునీటి సరఫరా సక్రమంగా ఉండేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తనకు మేయర్ పదవి బాధ్యతలు అప్పగించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మరియు జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ ప్రజలు బిజెపి పార్టీపై నమ్మకం ఉంచి నగరపాలక సంస్థ బాధ్యతలు అప్పగించారని, ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానన్నారు. నగరంలో మౌలిక సదుపాయాలు, పౌర సేవలు వేగవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని, కరీంనగర్‌ను ఆదర్శవంతమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకు సాగుతామని మేయర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## జర్నలిస్టుల సమస్యలపై మంత్రి పొంగులేటి సానుకూల స్పందన

### యూనియన్ల ప్రతిపాదన మేరకే గడువు నెల పొడిగింపు

**మంథని, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో టీయూడబ్ల్యూజేఐజేయు ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా మంత్రి జర్నలిస్టుల సమస్యలను శ్రద్ధగా వినిపించుకుని పలు కీలక హామీలు ఇచ్చారు. జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదనల ఆధారంగానే అక్రిడిటేషన్ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అక్రిడిటేషన్ దరఖాస్తుల ప్రక్రియను సులభతరం చేసేలా అధికారిక వెబ్‌సైట్‌ను సరళీకరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ గడువును మరో నెల పాటు పొడిగిస్తున్నట్లు ప్రకటించిన మంత్రి, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. మంత్రి ఇచ్చిన హామీలపై టీయూడబ్ల్యూజేఐజేయు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఇది కీలక ముందడుగుగా అభివర్ణించారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మీడియా ప్రతినిధులకు ఈ నిర్ణయాలు ఊరటనివ్వనున్నాయని పేర్కొన్నారు.

## శంభుస్వామి జాతరలో చలివేంద్రం ఏర్పాటు

**చొప్పదండి, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి):**

చొప్పదండి పట్టణం శివకేశవ ఆలయం శంభు స్వామి జాతరలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు భక్తుల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. జాతరలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవద్దన్న ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూష శ్యాంసుందర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాగా శంభుని జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. వేకువ జాము నుండే శివ కేశవులను భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్ల, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):**

కోరుట్ల మండలం గుమ్లాపూర్ గ్రామంలో మోహనరావుపేట గ్రామానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 15 సంవత్సరాల అనంతరం 201011 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకుని పాత జ్ఞాపకాలను తలుచుకున్నారు. పాఠశాల రోజుల్ని గుర్తు చేసుకుంటూ గురువుల సేవలను స్మరించు కున్నారు. ఒకరితో ఒకరు అనుభవాలను పంచుకుం టూ స్నేహబంధాన్ని మరింత బలపర్చుకు న్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తమ విజయాలను పంచుకోవడంతో పాటు సమాజానికి సేవ చేసే దిశగా కలసికట్టుగా ముందుకు సాగాలని సంకల్పించారు. ఈ సందర్భంగా గురువులను సత్కరించి, వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు స్నేహసమ్మేళనం గ్రామంలో ఆనందోత్సాహాల మధ్య జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.



## రజక కుటుంబానికి మద్దతుగా ర్యాలీ

### నాగర్ కర్నూల్ ఘటనకు కొవ్వొత్తి ర్యాలీ



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రజక సంఘాలకు మద్దతుగా రజక సంఘాలు ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో రజక కులానికి చెందిన ఒక కుటుంబానికి జరిగిన అన్యాయానికి మద్దతుగా కొవ్వట్ల ర్యాలీ నిర్వహించారు .రెండు నెలల పసిపాపను కొట్టి చంపినందుకు నిరసనగా వారికి మద్దతుగా, వారిని కచ్చితంగా శిక్షించాలని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం దివిటి బాలయ్య ,నాగరాజు, రజక సంఘం నాయకులు అంబేద్కర్ విగ్రహం వద్ద రజక సంఘం నాయకులు హాజరై కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు.

## ఆబాదిలో గుప్తనిధుల తవ్వకాలు..

### పోలీసుల దర్యాప్తు ప్రారంభం




**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది ప్రాంతంలో గుప్తనిధుల కోసం గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా తవ్వకాలు చేపట్టడం స్థానికంగా కలకలం రేపింది. రాత్రి వేళల్లో ఈ తవ్వకాలు జరిగినట్లు సమాచారం.విషయం తెలుసుకున్న ఎస్సై సతీష్ ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. తవ్విన ప్రదేశాలను పరిశీలించి, స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. గుప్తనిధుల పేరుతో చేపట్టే తవ్వకాలు పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇటువంటి చర్యలు శిక్షార్హమని హెచ్చరించారు.ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టామని, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాంతంలో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.. ఇటీవల గుప్తనిధుల ప్రచారాలతో కొన్ని ప్రాంతాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రజలు అపోహలకు లోనుకాకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

**వీణవంక, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన ఉయ్యాల లావణ్య కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి బిఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.






**రామడుగు, ఫిబ్రవరి, 21,(ప్రజా జ్యోతి)**

గ్రామ భద్రతకు కవచంలా నిలవాల్సిన సీసీ కెమెరాలు గోపాలరావుపేటలో ప్రస్తుతం పనికిరాని యంత్రాలుగా మారిపోయాయి. నేరాలను అరికట్టే నిఘా నేత్రాలే నిద్రలోకి జారిపోవడంతో గ్రామంలో భద్రతా పరిస్థితులపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, గతంలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్లే పలు దుకాణాలు, ఇళ్లలో దొంగతనాలు జరిగిన ఘటనలు ఇప్పటికీ ప్రజలను వెంటాడు తున్నాయి. కొన్నేళ్ల క్రితం గ్రామంలో పెరుగుతున్న చోరీలు, రాత్రివేళ అనుమానాస్పద కదలికలను నియంత్రిం చేందుకు ప్రధాన కూడళ్లలో, పంచాయతీ కార్యాలయం సమీపంలో, దేవాలయాల వద్ద, మార్కెట్ ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ఇవి సమర్థవంతంగా పనిచేసి, కొన్ని చిన్నచిన్న ఘటనలను వెలుగులోకి తెచ్చాయి. అయితే, క్రమంగా నిర్వహణలో నిర్లక్ష్యం పెరగడంతో కెమెరాలు ఒక్కొక్కటిగా పనిచేయడం మానేశాయి.

### గతంలో జరిగిన దొంగతనాలను గుర్తు చేసుకుంటున్న గ్రామం

గ్రామస్తుల వివరాల ప్రకారం, గతంలో సీసీ కెమెరాలు పనిచేయని సమయంలో రాత్రివేళల్లో పలు దుకాణాల్లో దొంగలు చొరబడి నగదు, సరుకులను అపహరించిన ఘట నలు చోటుచేసుకున్నాయి. కొన్ని ఇళ్లలోనూ బంగారం, నగదు దోచుకెళ్లినట్లు అప్పట్లో ఫిర్యాదులు నమోదయ్యాయి. కెమెరాలు పనిచేసి ఉండి ఉంటే దొంగల కదలికలు సులభంగా గుర్తించవచ్చని, విచారణకు స్పష్టమైన ఆధారాలు లభించేవని గ్రామ పెద్దలు గుర్తుచేస్తున్నారు. అప్పటి ఘటనల తరువాత గ్రామ భద్రతపై తీవ్ర చర్చ సాగి, కెమెరాలను సరిచేయాలని నిర్ణయించినా, కొద్ది కాలం తర్వాత మళ్లీ అవే సమస్యలు తలెత్తినట్లు తెలుస్తోంది. ఇప్పుడు కూడా కెమెరాలు నిర్వీర్యంగా ఉండటంతో "మళ్లీ దొంగతనాలు జరుగుతాయేమో" అనే భయం ప్రజల్లో నెలకొంది.

### తక్షణ చర్యల కోసం డిమాండ్....

గ్రామ భద్రతను దృష్టిలో ఉంచుకుని సీసీ కెమెరాలను వెంటనే మరమ్మతు చేసి, అవసరమైతే ఆధునిక కెమెరాలతో మార్పిడి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి నెలా సాంకేతిక తనిఖీలు నిర్వహించి, పోలీస్ శాఖతో అనుసం ధానం పెంచాలని సూచిస్తున్నారు.గత అనుభవాల పాఠాలను గుర్తుచేసుకుంటూ, "మరోసారి దొంగతనాలు జరిగాక స్పందించకుండా, ముందస్తు చర్యలు తీసుకోవాలి" అని గ్రామస్తులు స్పష్టంగా చెబుతున్నారు. గ్రామ భద్రతకు ప్రతీకలైన నిఘా నేత్రాలు మళ్లీ మేల్కొంటాయా? లేక మరలా నిర్లక్ష్యానికి బలవుతాయా? అనే ప్రశ్నకు సమాధానం కోసం గోపాలరావుపేట ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

### నేరాలకు అవకాశమా...?

ఇటీవలి రోజుల్లో రాత్రివేళ అనుమానాస్పద వ్యక్తుల సంచారం పెరిగిందని, వ్యవసాయ మోటార్ల వద్ద వైర్లు మాయమవుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల నేరాలకు అడ్డుకట్ట లేకుండా పోతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. "కెమెరాల భయం లేకపోవడం వల్లే గతంలో దొంగలు రెచ్చిపోయారు. ఇప్పుడు అదే పరిస్థితి మళ్లీ రాకూడదు" అని స్థానిక వ్యాపారులు పేర్కొంటున్నారు.

---

# చదువుల తల్లికి ఐదువేల ఆర్థిక సహాయం

## ప్రిన్సిపల్ రాజ్ కుమార్ యువతికి చేయుత



**ధర్మారం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):**

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన యువతి అజ్మీర రాజేశ్వరి సివిల్స్ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నది.నిరుపేద కుటుం బానికి చెందిన యువతీ రాజేశ్వరి పీపుల్స్ యువసేనకు తన దీన పరిస్థితి తెలుపగా వారు స్పందించి ప్రిపరేషన్ కి అవసరమగు పుస్తకాల నిమిత్తం పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ్ సేవాభావం కల్గిన స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ కు విద్యార్థి యొక్క పరిస్థితి చెప్పి సాయం చేయమని కోరగా తన వంతు సాయంగా రాజేశ్వరి పుస్తకాల కొరకు 5000 ఆర్థిక చేయూతని అందించారు.యువతి కోటి చాకలి ఐలమ్మ యూనివర్సిటీ ఉమెన్స్ హైదరా బాద్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని, క్రీడల లో మూడు సార్లు జాతీయ స్థాయిలో రాణించి, గత కొన్ని నెలలుగా సివిల్స్‌కి సన్నద్ధం అవుతుంది. భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదిగి సామాజికంగా రుణం తీర్చుకోవాలని రాజ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ రావు, ఉపాధ్యక్షుడు గాజుల తిరుపతి, జాయింట్ సెక్రటరీ దాసరి లక్ష్మణ్,ఆదర్శ పాఠశాల ప్రిన్సి పాల్ రాజ్ కుమార్ ఈరవేణి పీపుల్స్ యువసేన సభ్యులు బైకని నాగరాజు, కొమురయ్యా, ఓద్నాల రాజ్ కుమార్, గుడెల్లి మహేష్,తుమ్మల రమేష్,వనం లక్ష్మణ్ పాల్గొన్నారు.

---

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జెడ్పీ ఉన్నత పాఠశాల చీకోడ్ విద్యార్థిని

**ముస్తాబాద్, ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి ):**

జెడ్పీ ఉన్నత పాఠశాల చీకోడ్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పర్స శ్రావణి (తండ్రి: రమేష్) ముఖ్యమంత్రివారి కప్ క్రీడా పోటీలు 202526లో భాగంగా నిర్వహించిన పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం. ఈ సందర్భంగా కుమారి శ్రావణి మరియు ఆమె శిక్షకులు రమేష్ సార్ (పాఠశాల సహాయ ఉపాధ్యాయులు ఆంగ్ల విభాగం) ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు హృదయపూర్వకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా శ్రావణి మెరుగైన ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.



# 27న హైదరాబాద్లో ఇంటలెక్చువల్ ఫోరం

## బీసీ హక్కులకై ఆక్రందన దీక్షకు బీసీ సాధికారిత సంఘంమద్దతు కొండా దేవయ్య.

వేములవాడ, ఫిబ్రవరి, 22: ప్రజాజ్యోతి.

బి.సి.సాధికార,రాష్ట్రసంఘము,గౌరవఅధ్యక్షుల ం,కొండ.దేవయ్య,వేములవాడలోమాట్లాడుచూ,స్థానికఎన్నికల్లో,విద్య,ఉపాధి,ఉద్యోగాల్లోఇస్తానన్న42శాతం,రిజర్వేన్లుఇవ్వమంటేకేంద్రం,కోర్టులు,అడ్డంటారంమంత్రి,ఎమ్మెల్సీ,రాజ్యసభనామినేటెడ్లో,బడ్జెట్లో,ప్రభుత్వంకు అధికారం ఉన్నందున బీసీలకువాటా–కోటాఇవ్వాలి.61శాతంఉన్నబీసీలపట్లప్రభుత్వాలకు చిత్త శుద్ధి లేదెందుకు!రిజర్వేషన్లఅమల్లోజాప్యం,చిన్నచూపుతగదు.ప్రస్తుత ప్రభుత్వం గతఅసెంబ్లీఎన్నికల్లోబీసీలకురాజకీయంగావిద్య,ఉపాధి,ఉద్యోగాల్లో42శాతంరిజర్వేషన్లుచట్టబద్ధంగాఇస్తామనికామారెడ్డిబహిరంగసభలోబీసీడిక్లరేషన్చేయడంజరిగిందని,అలాగేరాష్ట్రబడ్జెట్లోబీసీలసంక్షేమంకోసముప్రతిఏడురూ20,000వేలకోట్లనిధులుచొప్పున5ఎండ్లకులక్షకోట్లరూపాయలుకేటాయిస్తామనిచెప్పినమాటనుప్రభుత్వంనిలుపుకోలేకపోతుందనికొండ దేవయ్యపటేల్రాష్ట్రగౌరవఅధ్యక్షులు బీసీసాధికారితసంఘం,ఉత్తరతెలగాణజిల్లాలబీసీసా



ధికారితసంఘంఇంచార్జీ, పొలాస. నరేందర్, మాట్లాడుతూఅన్నారు.

స్థానికఎన్నికల్లో42శాతంరిజర్వేషన్లుచట్టబద్ధంగా,రాజ్యాంగబద్ధంగాఇచ్చితీరుతమని పలు మార్లు చెప్పినప్రభుత్వం42శాతంరిజర్వేషన్లుకాల్పించుటకు కోర్టులుఅడ్డుపడుతున్నాయని,కేంద్రంఅంగీకంచడం,స్థానికఎన్నికలుజరపకుంటేకేంద్రంనుండిరావాల్సిన 15ఆర్థికసంఘంనిధులుసుమారురూ,3000కోట్లనిధులుఆగిపోవునన్నకుంటిసాకుచూపిపంచాయతీ,మున్సిపల్,కార్పొరేషన్లకుబీసీ42శాతంరిజర్వేషన్లుకల్పించకుండానేఎన్నికలునిర్వహించడంజరిగిందనికొండ.దేవయ్య పటేల్,పొలాసనరేందర్ అన్నారు..

చట్టబద్ధంగా 42 శాతం బీసీలకు రిజర్వేషన్లుప్రభుత్వంలో,రాష్ట్రమంత్రివర్గంలో,ఎమ్మెల్సీ,రాజ్యసభ,నామినేటెడ్ పోస్టుల్లో ఎందుకు జనాభాదామాషాప్రకారంబీసీలకుపదవులుఇవ్వడం లేదెందుకు,బడ్జెట్లోఇచ్చినహామీమేరకుబీసీసంక్షేమం కొరకుచట్టబద్ధంగాబీసీసబ్, ప్లాన్ అమలుచేయడం లేదెందుకని ఎవరుఅడ్డుపడుతున్నారని కొండదేవయ్య,అన్నారు. బీసీల పట్ల రాష్ట్ర,కేంద్రప్రభుత్వాలకుఎంతచిత్తశుద్ధివున్నదోఅర్థమగుచుండేనని,కావాలనికాలయాపన చేస్తున్నారన్నవిషయంబీసీలకు అర్థమైందని,ఇకబీసీఉద్యమం తప్పదని,ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడడంఖాయమనిదేవయ్య,నరేందర్ లు అన్నారు.ఈ నెల 27 న హైద్రాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీసీ హక్కులపై ఆక్రందన దీక్ష పేరిట బీసీ ఇంటలెక్చువల్ ఫోరంఆధ్వర్యంలోనిర్వహించనున్న దీక్షకు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని కొండ దేవయ్య, పొలాస నరేందర్ లుతెలిపారు....

## రాచర్ల తిమ్మాపూర్ ఉప సర్పంచ్కి క్లాస్మేంట్లు కు ఆత్మీయ సన్మానం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్లో ఆదివారం క్లాస్ మెంట్ ఉప సర్పంచ్ అయిన సందర్భంగా 1993 94 కి చెందిన పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు 32 సంవత్సరాల తర్వాత ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్కు ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు. పాత జ్ఞాపకాలు కొత్త ఆనందాలతో సమావేశం ఆనందం వెల్లివిరిచి ఆనంద భాష్పాలతో నాటి – నేటి సందర్భాన్ని నెరవేసుకున్నారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ జజ్జరి దేవేందర్ మాట్లాడుతూ ప్రాణానికి అన్న స్నేహమేమిన్నాని పద్యాన్ని గుర్తు వేసుకుని ఆనంద భాష్పాలు



వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గంభీరావు పేట స్కైలాబ్ గౌడ్ ,శ్రీపాద మయూరచారి, అల్లేశంకర్ ,కరికె నర్సింలు ,సాగర్ , కాంభోజ రాజు, మోగులాల్ ,దేవదాసు, సత్యనారాయణ , వసంతు ,అనుప బాలయ్య పెంటం దేవరాజు , బాలచందర్ పాల్గొన్నారు.



## ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఘన నివాళులు

### రెడ్డి ఎంప్లాయిస్ ఎంప్లాయిస్ అసోసియేషన్

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో రెడ్డి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు మోత దేవా రెడ్డి ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 179వ జయంతిని నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు .వారు సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మోతీదేవి రెడ్డి ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, వంగ గిరిధర్ రెడ్డి ,యమకొండ బాల్రెడ్డి ,గుండాటి లింగారెడ్డి, నాయిని భాస్కర్ రెడ్డి, నెవూరి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు




# రజక మహిళలపై దాడి- పసిపాప హత్య


## దోషులకు కఠిన శిక్ష విధించాలి!

మంథని, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

నాగర్కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో రజకులపై, ముఖ్యంగా మహిళలపై జరిగిన అమానుష దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం అత్యంత హృదయవిదారకమని మంథని రజక సంఘం నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంథని రజక సంఘం నేతలు పోతరాజు సమయ్య, కొల్లూరి రాజయ్య, సమ్మయ్య, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్, కొండపర్తి శంకర్లు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 19న నాగర్కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతర సందర్భంగా రజకులు దేవాలయ దర్శనానికి వెళుతుండగా అడ్డుకున్నారని తెలిపారు. గణేష్ అనే రజకుడు "మేము ఎందుకు దర్శనానికి వెళ్లకూడదు?" అని ప్రశ్నించగా, సర్పంచ్ ఆదేశాల మేరకు శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి లు విచక్షణారహితంగా నలుగురు రజక మహిళలపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ దాడిలో రెండు నెలల పసిపాపను కాళ్లతో తన్నడంతో శిశువు మృతి చెందిందని పేర్కొన్నారు. మహిళలపై దాడి చేయడమే కాకుండా పసిపాపను హత్య చేసిన నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి, కఠిన శిక్ష విధించాలని పోలీసులను డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సైను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయకపోతే, రాష్ట్ర వ్యాప్తంగా రజక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## మద్యం మత్తులో ఉరేసుకొని మృతి

ముత్తారం, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):



మద్యానికి బానిసై మద్యం మత్తులో ఉరివేసుకొని చనిపోయిన సంఘటన దర్యాపూర్ గ్రామంలో చోటుసేకుంది ముత్తారం ఎస్సై రవీందర్ ఇచ్చిన వివరాల ప్రకారం. దర్యాపూర్ గ్రామంలోని చందా మొగిలి / మదునయ్య, వయస్సు: 43 సం.లు, కులం: మున్నురుకపు, అనునతనికి ఇద్దరు కూతుర్లు పెద్దకూతురు మదాసు మానస, చిన్నకూతురు చంద మౌనిక సంతానం, చంద మొగిలి గమపంచయతి వర్కర్గా గత 2019 సంవత్సరం నుండి పనిచేస్తున్నాడు, చందా మొగిలి మద్యానికి బానిసై రోజు త్రాగుతూ ఇంటికి వెళ్లి తన బార్యతో గొడవలు చేస్తు, మద్యం త్రాగి పిచ్చిగా మాట్లాడుతూ, పిచ్చిగా చేస్తుండంగ, తన ఇంట్లోకి వెళ్లి తలుపు వేసుకొని రాత్రంతా తీసేవాడు కాదనీ, అతనీ ప్రవర్తన చూసి కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తిసుకవెల్లి చూపించగ, డాక్టర్లు మద్యం త్రాగుట వలన ఇలా అయ్యింది మద్యం మనివేయ్యలని చెప్పిన వినకుండా త్రాగుతూ ఉండేవాడనీ శనివారం రోజున సాయింత్రం 6.00 గంటలకు చందా మొగిలి మద్యం త్రాగి ఇంటికి వచ్చి తన బార్యని తిట్టుకుంటూ ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకొని ఇంట్లోని దూలానికి రాత్రి 10.30 గంటలకు చీరతో ఉరివేసుకొని చనిపోయినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన వివరాల ప్రకారం దరఖాస్తు ద్వారా తెలిపినట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

## 28న విశ్వేశ్వర స్వామి ఆలయంలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం.

### చైర్మన్ కాసర్ల మల్లారెడ్డి, వైస్ బసవత్తుల జ్ఞానేంద్ర చారి

కాల్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో గల విశ్వేశ్వర స్వామి ఆలయంలో. ఈనెల 28 శనివారం .రోజున 9వ వార్షికోత్సవం సందర్భంగా శివ పార్వతుల కళ్యాణ. మహోత్సవం కార్యక్రమం. నిర్వహించనున్నట్లు చైర్మన్ కాసర్ల మల్లారెడ్డి. వైస్ చైర్మన్. బసవత్తుల. జ్ఞానేంద్ర చారి. కోశాధికారి ఉప్పుల. రమేష్. తెలిపారు .ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై .విజయవంతం. చేయాలని వారు కోరారు.

## సారంపల్లి గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

తంగళ్ళపల్లి , ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ళ లావణ్య నర్సయ్య ,పాలకవర్గం వారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిరీష మల్టీ స్పెషలిటీ హాస్పిటల్,సిరిసిల్లా చిల్డ్రన్ డాక్టర్ డాక్టర్ రాకేష్ గారి సహకారం తో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని చిన్న పిల్లలకు ఓపీ మరియు మందులు పంపిణీ చేసిన హాస్పిటల్ యాజమాన్యం,గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల హాస్పిటల్ యాజమాన్యనికి,గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య,వార్డ్ సభ్యులు ఎండీ.ఖాదర్,బుర్ర భారతవ్వ,కాంగ్రేస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు,ఎండి.హనీఫ్,కోల గంగారాం,బరిగేలా రాజు, ప్రభాకర్, వినేశ్, ప్రవీణ్, అభిషేక్, రాము తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి



రాయికల్, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి).

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రాయికల్ పట్టణానికి చెందిన ముచ్చర్ల సుదర్శన్ రెడ్డి,కొడిమ్యాల రమ కుటుంబాలను మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆదివారం పరామర్శించారు.మృతి పట్ల వివరాలు తెలుసుకొని మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట కౌన్సిలర్ రాకేష్ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,నాయకులు తంగేళ్ల రమేష్,కడకుంట్ల నరేష్,మున్ను,పొన్నం శ్రీకాంత్, ఎద్దండి లింగారెడ్డి,బాపురపు రాజీవ్, కాశవేని రాజేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



రాయికల్ ఫిబ్రవరి 22,(ప్రజా జ్యోతి )

హైదరాబాదులో నిర్వహించిన చీఫ్ మినిస్టర్ కప్ 2025 కిక్ బాక్సింగ్ పోటీలలో మన రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పాల్గొని పాయింట్ ఫైట్ విభాగంలో పొడగంటి కృష్ణ గోల్డ్ మెడల్ సాధించి 20000 రూపాయలు రివార్డు అందుకోవడం జరిగింది. మరియు అర్ అక్షయ్ సిల్వర్ మెడల్ సాధించి 15000 రివార్డ్ అందుకోవడం జరిగింది . ఇంతటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతి రావు ప్రిన్సిపల్ జూపల్లి వేణుగోపాల్ రావు కోచ్ డి సంతోష్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు

# అల్లీపూర్ సౌదీ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

రాయికల్, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన కట్ట గంగన్న ఇటీవల అనారోగ్యంతో సౌదీ అరేబియాలో అకాల మరణం చెందారు. ఈ విషాద వార్త తెలిసిన వెంటనే అల్లీపూర్ గ్రామానికి చెందిన సౌదీ సంఘం మిత్రులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి మృతుని కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించారు.సంఘం సభ్యులు కలిసి రూ. 1,36,830 నగదును సేకరించి మృతుని భార్య స్వప్న మరియు పిల్లలకు అందజేశారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా బాధిత కుటుంబానికి కొంత ఉపశమనం కలిగించాలని వారు ఆకాంక్షించారు. అల్లీపూర్‌లో అందుబాటులో ఉన్న సౌదీ సంఘం సభ్యులు పాల్గొని తమ మిత్రుని కుటుంబానికి సంఘీభావం ప్రకటించారు. గ్రామస్తులు సంఘం సభ్యుల ఈ సహాయ చర్యను అభినందించారు.



# వైభవంగా నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం

రాయికల్ , ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో నక్కలగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో,గ్రామ ప్రజల సౌజన్యంతో మహా అన్నదానం, రథోత్సవం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు అర్చకులు వెంకట కృష్ణ తెలిపారు. స్వామివారి కళ్యాణోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో సేవలు అందించారు. బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి, జగిత్యాల జిల్లా తొలి మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. యాచమనేని గంగారావు రాధమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు అన్నదాన వితరణ చేపట్టగా, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన రోజు నుండి యువమిత్ర యూత్ సభ్యులు భక్తులకు త్రాగునీరు అందించారు. ఈ సందర్భంగా సేవలందించిన వారందరికీ గ్రామ పాలకవర్గం తరఫున, గ్రామ ప్రజల తరఫున సర్పంచ్ గుర్రం మహేందర్ భావన, ఉపసర్పంచ్ మూగల సంజీవచారి, నాయకులు జక్కుల చంద్రశేఖర్,జక్కుల సాగర్, ఏనుగు ముత్యం రెడ్డి నలువాల రాము కృతజ్ఞతలు తెలిపారు.








# ఆలయ ఆవరణలో సీసీ పనులు ముమ్మరం

ఎండపల్లి,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని దుర్గమాత ఆలయం ఆవరణలో ఆదివారం రోజున చుట్టూ సీసీ పనులను దాతల సహకారంతో పూర్తి చేశారు. సిసి నిర్మాణ పనుల కోసం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాస్ రావు సుమారు 2 లక్షల రూపాయలు విరాళంగా అందించారు. సీసీ నిర్మాణ పనులకు సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు మహ్మద్ బషీర్ లకు దాతలకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,

# పక్షవాతంతో బాధపడుతున్న న్యాయవాదికి ఆలయ ఫౌండేషన్ వీల్‌చైర్ అందజేత

వీణవంక, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది వీరవేన కుమార్ అనారోగ్య కారణాలతో రెండు కాళ్లు పక్షవాతానికి గురై ఇంటికే పరిమితమయ్యారు. ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా బాధపడుతున్న ఆయన, ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్‌ను సంప్రదించాగా, ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ చొరవతో వీరవేన కుమార్‌కు ఆదివారం వీల్‌చైర్‌ను అందజేశారు. ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్, నేత



అందె కుమార్, జీడి వెంకటస్వామి, మారముల్ల అంజి, వీరవేన సమ్మయ్య, రాజమోహన్, పల్లె బోయిన రాజ్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఫౌండేషన్ సేవలను అభినందించారు.

# దక్షిణ భారత యాదవ ప్లీనరీ విజయవంతం చేయాలి



## చట్ట సభల్లో యాదవులకు రిజర్వేషన్స్ కల్పించాలి యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్

రాయికల్, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి):

జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నాయకత్వం లో హైదరాబాద్ లో ఈనెల-28 న జరిగే దక్షిణ భారత యాదవ ప్లీనరీ ని విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ అన్నారు. ఆదివారం రాయికల్ ఆయన మాట్లాడుతూ రాజ్యాధికారం ద్వారానే యాదవులకు, బిసి లకు గుర్తింపు లభిస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాదవులకు, బి.సిలకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించాలని అన్నారు. తెలంగాణ లో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి 500 కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెల, మేకల, పశువుల కాపరులకు నెలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని అన్నారు. హక్కుల సాధనకై ఉద్యమించాలని ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈనెల-28 హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగే దక్షిణ భారత దేశ యాదవ ప్లీనరి కి జిల్లా నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని, ఆత్మగౌరవాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమం లో యాదవహక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, యూత్ రాష్ట్ర కార్యదర్శి గంగుల శ్రీనివాస్ యాదవ్, జక్కుల స్వామి యాదవ్, కాశవేని రమేష్ యాదవ్, గంగాధర్ యాదవ్, రెడ్డి యాదవ్, వేల్పుల రాజ గంగారాం యాదవ్, పీలి మల్లేషం యాదవ్, సతీష్ యాదవ్ పాల్గొన్నారు.